విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

భూ బకాసురుడు ఎమ్మెల్యే కోన

కర్లపాలెం ఎన్నికల ప్రచారంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

- ఖాళీ స్థలం నుంచి పేదల ఇళ్ల స్థలం వరకు ఏదీ వదలరు.
- దొంగల రాజ్యం దోపిడి రాజ్యం జగన్ ప్రభుత్వం
- రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- పదేళ్లలో టీడీపీ, వైసీపీ ప్రజల చేతుల్లో చిప్ప పెట్టారు
- కాంగ్రెస్‌తోనే దేశ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : భూబకాసురుడు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతిని ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబును గెలిపించాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో మంగళవారం షర్మిల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే మీ అసరానికి ఎప్పుడైనా పనికివచ్చాడా అని ప్రశ్నించారు. ఇసుక మాఫియా, ఖాళీ స్థలం కనిపిస్తే జెండా పాతేసే ఎమ్మెల్యే కోన అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ డబ్బులు ప్రభుత్వం దగ్గర నుంచి తీసుకున్న ఎమ్మెల్యేగా బిరుదు తెచ్చుకున్నారన్నారు. ఇంతా అవినీతి చేసిన ప్రభుత్వం విచారణ చేయకుండా ఇంకోసారి దోపిడి చేసుకోండి అంటూ టికేట్ ఇవ్వటం సిగ్గు చేటన్నారు. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం బాపట్లలో నడుస్తుందన్నారు. ఓటు అనే ఆయుధం మీ చేతుల్లో ఉందని ఓటుకు ఎంత ఇచ్చిన తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులకు హస్తం గుర్తుపై వేయాలని కోరారు. మీ జీవితాలు మీ బిడ్డల జీవితాలు మీ చేతుల్లోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో, జగన్ ఐదేళ్ల పాలనలో 10 ఏళ్లలో ఇద్దరు కలిసి రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. ఇద్దరూ కలిసి రాష్ట్ర ప్రజల చేతుల్లో చిప్ప పెట్టారని ఎద్దేవ చేశారు. ప్రత్యేక హోదా మిగతా 2 లో ...

జన జాతరను తలపించిన 'వేగేశన' నామినేషన్

- అడుగడుగునా జన నీరాజనం..పూల వర్షం
- మహిళల హారతులు, యువత కేరింతలు
- పసుపుమయమైన బాపట్ల పుర వీధులు

7లో

టీడీపీ కూటమి అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ నామినేషన్‌కు నియోజకవర్గంలో ఊరు వాడ ఒక్కటై జనం అడుగులు కలిపి నడిచారు. పిట్టలవానిపాలెం నుంచి కర్లపాలెం బాపట్ల వరకు తోడుగా వచ్చి నామినేషన్ వేయించారు. నామినేషన్ పర్వం మంగళవారం కనులు పండుగగా సాగింది. అశేష జనవాహిని నడుమ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ నామినేషన్‌కు వెళ్లారు. - విశాలాంధ్ర బ్యూరో, బాపట్ల

బిడ్డల భవిష్యత్తుకు టీడీపీని గెలిపించండి

డోలా బాల వీరాంజనేయ స్వామి

భావితరాల బిడ్డల భవిష్యత్తు చంద్రబాబునాయుడుతోనే ముడి పడిందని తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్ధి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం మర్రిపూడి మండలం లోని పలు గ్రామాల్లో స్వామి పర్యటనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. స్వామి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్ 4000కి పెంచడంతోపాటు ఆ పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్ నెల నుంచి కలిపి మొత్తం 7000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజలకు వివరించాలని స్వామి నాయకులను కోరారు. -విశాలాంధ్ర, టంగుటూరు

2లో

జగనన్నతో
ప్రతి కుటుంబానికి మేలు : సురేష్
4 లో

పల్లెకు పోదాం చలో..చలో

- జోరుగా ప్రచార హోరు
- కుటుంబ సమేతంగా కొనసాగుతున్న ప్రచారం
- మండుటెండలో అభ్యర్థుల అవస్థలు
- సోషల్ మీడియాను వదిలిపెట్టని అభ్యర్థులు
- రేపటితో ముగియనున్న నామినేషన్‌లు
- మంగళవారం ఎక్కువగా స్వతంత్రులు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలోని ఎన్నికల ప్రచారం పట్టణాలు వదిలి పల్లెకు పోదాం చలో చలో అంటూ పల్లెల్లో ప్రచారం హోరెత్తుతుంది. ఓటుకోసం అభ్యర్థులు మండుటెండను సైతం లెక్కచేయకుండా అవస్థలు పడుతున్నారు. బరిలో నిలిచిన అభ్యర్ధుల కుటుంబీకులు అనుచరులు బంధువర్గం కూడా ఈ దఫా ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలను చుట్టి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం మరో రెండు రోజుల్లో ముగియనుంది. మంగళవారం జిల్లా వ్యాప్తంగా స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో నామినేషన్ దాఖలు చేశారు. దాదాపు వైసీపీ టీడీపీ ముఖ్యనేతలందరూ ఇప్పటికే నామినేషన్లు ముగించారు. విజయమో వీర స్వర్గమో అన్న చందంగా విజయం కోసం సర్వశక్తులను ఒడ్డుతున్నారు. జిల్లాలో అధికార వైసీపీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అభ్యర్ధుల మధ్య ప్రధాన హోరు కన్పిస్తుంది. మరో పక్క ఇండియా కూటమి అభ్యర్థులు కూడా రెండు రోజుల నుంచి జిల్లాలో నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. ఈ నెల 25తో నామినేషన్ల గడువు ముగియనుంది. ఇక ఎన్నికల నిర్వహనకు కేవలం 20 రోజులు మాత్రమే గడువు ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రచారంలో నిమగ్నమయ్యాయి. ఈ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రధానం కానున్నాయి. వైసీపీ, టీడీపీ ఏ పార్టీ ఓడినా భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్ధకమే. మారిన ఎన్నికల ప్రచార శైలి, ఎన్నికల విధానం, కాలానుగుణంగా వస్తున్న మార్పుల వలన ఇక ఎన్నికల్లో పోటీ చేయాలన్నా అభ్యర్ధులు కూడా భయపడే విధంగా రాజకీయాలు కన్పిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీలో ఉన్న వైసీపీ, టీడీపీ అభ్యర్ధులు కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. మరోపక్క ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు కూడా ఉదయం ఒక పార్టీలో సాయంత్రం ఒక పార్టీలో మారుతూ కండువాలు కప్పుకుంటున్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్ధంకాని పరిస్థితి నెలకొంది. అయినా ఎవరిని కన్నెత్తి మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది. ప్రచారంలో మిగతా 2 లో ...

ముగిసిన మాగుంట విజయరెడ్డి అంత్యక్రియలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి కుమారుడు మాగుంట విజయరెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మాగుంట విజయరెడ్డి అంత్యక్రియల్లో నెల్లూరులోని మాగుంట స్వగ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, తన కుమారుడు రాఘవరెడ్డితో పాటు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ వారి కుటుంబ సభ్యులు మాగుంట అఖిల్ దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఒక పక్క ఎన్నికల పోటీలో ఉన్న మాగుంట కుటుంబంలో విషాదం చోటు చేసుకోవడంతో మాగుంట అభిమానులు, టీడీపీ శ్రేణులు మంగళవారం నెల్లూరు తరలివెళ్లారు. అక్కడ మాగుంటను కలిసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

'పది'లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి అందరి మన్ననలు పొందారు. మండలంలోని గలిజెరుగుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నారు భరత్ 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి బేస్తవారిపేట మండలంలోనే టాపర్ గా నిలిచాడు. పందిళ్లపల్లి పాఠశాల విద్యార్థి 568, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి 558, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని 545, కేజీబీవీ పాఠశాల విద్యార్థిని 536, పూసలపాడు పాఠశాల విద్యార్థి 525, పిటికాయగుళ్ల పాఠశాల విద్యార్థి 513, కొత్తపేట పాఠశాల విద్యార్థి 508, కావ్య పాఠశాల విద్యార్థి 586, యశ్వంత్ పాఠశాల విద్యార్థి 567 మార్కులు సాధించినట్లు ఎంఈఓలు కే. కాశయ్య, సీవీ రమణారెడ్డి లు తెలిపారు. మండల వ్యాప్తంగా 516 మందికి గాను 513 మంది విద్యార్థిని విద్యార్థులు పది పరీక్షలు వ్రాయగా 89.8 శాతంతో 461 మంది ఉత్తీర్ణులైనట్లు వారు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్టజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల కు మంగళవారం ప్రధానోపాధ్యాయులు వి.పార్వతి శాంతి అభినందనలు తెలియజేశారు, 74 మంది పరీక్షలకు హాజరు కాగా 44 మంది పాస్ 30 మంది 60 శాతం ఉత్తీర్ణత సాధించారు, కుంచాల జ్యోతిక 564 మార్కుల సాధించి మండలములోనే ప్రథమ స్థానంలో నిలిచారు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు గుంజా నందిని 528, దాసరి లక్ష్మీ భావన 521 , గంధం ప్రేమ రోహిత్ 520, ఎన్ వి రిషిక 515 ఎన్ కుసుమ 513, వి సంజన 500 వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలని కోరారు,

వైసీపీలో చేరిన మాజీ ఉప సర్పంచ్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట పట్టణానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, ఆర్య వైశ్య నాయకుడు మట్టా శేషు మంగళవారం టీడీపీని వీడి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ నాగార్జునరెడ్డి విజయానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, బాదం శివ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తుకు టీడీపీని గెలిపించండి

డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : భావితరాల బిడ్డల భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతోనే ముడిపడిందని తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం మర్రిపూడి మండలంలోని పలు గ్రామాల్లో స్వామి పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. స్వామి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్ 4000కి పెంచడంతోపాటు ఆ పెంచిన పెన్షన్ ను ఏప్రిల్ నెల నుంచి కలిపి మొత్తం 7000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు. వృద్ధాప్య పెన్షన్ 6000 తో పాటు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ 4000 ఇచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజలకు వివరించాలని స్వామి నాయకులను కోరారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గత 40 ఏళ్లుగా నిరూపించిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందని స్వామి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టాక బీసీ, ఎస్సీ ఎస్టీలపై, దాడులు పెరిగాయన్నారు. ఒక దళిత మంత్రిగా చలామణి అవుతున్న ఆదిమూలపు సురేష్ ఏనాడైనా దళితులపై జరిగిన దాడులపై అసెంబ్లీలో గలమెత్తారా అని నిలదీశారు. దళిత ద్రోహి ఆదిమూలపు సురేష్‌ను కొండపి నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా మీ పవిత్రమైన ఓటును తెలుగుదేశం పార్టీ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని స్వామి కోరారు. ఎన్నికల ప్రచారంలో జువ్విగుంట పంచాయతీ, విజయలక్ష్మి పేటకు చెందిన నీలిశెట్టి సుబ్బారావు, పాశం నాగార్జునతో పాటు నాలుగు కుటుంబాల వారు స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు నరసారెడ్డి, నరసింహారావు, వీరనారాయణ, హనుమారెడ్డి తోపాటు ఆయా గ్రామాల టిడిపి జనసేన బిజెపి నాయకులు హాజరయ్యారు.

సంక్షేమ ప్రదాత చంద్రబాబు నాయుడు

గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే అది ఒక్క దూర దృష్టి కలిగిన నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్వామి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీకి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి అన్నారు. ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వలస పక్షిగా ఇక్కడికి వచ్చి ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరు కష్టపడి మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు మీ పవిత్రమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు పల్లబోతు కోటేశ్వరరావు, పల్లపోతు మాధవరావు తోపాటు వారికి సంబంధించిన ఐదు కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే స్వామి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం లోకి ఆహ్వానించారు.

'పది'లో ప్రభుత్వ పాఠశాలల హవా

విశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాలలో టంగుటూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి హవా కొనసాగించాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో 500 పైగా విద్యార్థులు మార్కులను సాధించిన వారు ఎక్కువ శాతం ఉండటం తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆలకూరపాడులో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి ర్యాంక్ 584 మార్కులు సాధించారు. టంగుటూరు ప్రభుత్వ పాఠశాలలో 70 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి 491 మార్కులు సాధించారు. జమ్ములపాలెం ప్రభుత్వ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత 570 మార్కులు, నిడమలూరు ప్రభుత్వ పాఠశాల 95శాతం ఉత్తీర్ణత 579 మార్కులు, పొందూరు ప్రభుత్వ పాఠశాల 96శాతం ఉత్తీర్ణత 518 మార్కులు, కొణిజేడు ప్రభుత్వ పాఠశాల 95శాతం ఉత్తీర్ణత 552 మార్కులు, కారుమంచి నూరు శాతం ఉత్తీర్ణత 551 మార్కులు, మర్లపాడు ప్రభుత్వ పాఠశాల 94 శాతం ఉత్తీర్ణత 574 మార్కులు, వల్లూరు ప్రభుత్వ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత 512 మార్కులు, టీ నాయుడుపాలెం ప్రభుత్వ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత 553 మార్కులు, స్కాట్స్ హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత 480 మార్కులు, బీసీ బాలుర గురు కుల పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత 542 మార్కులు, బీసీ బాలికల గురుకుల పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత 572 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా మార్కులు సాధించారు.

భూ బకాసురుడు ఎమ్మెల్యే కోన

(మొదటిపేజీ తరువాయి)

వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందేదని 100 కొత్త పరిశ్రమలు వస్తాయని కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. టిడిపి హయాంలో ఎమ్మెల్యేలు కిటికీలు తెరిచి దోపిడీ చేస్తే వైసిపి హయాంలో ఏకంగా తలుపులే తెరిచి దోచుకుంటున్నారు. ఒకవైపు చంద్రబాబు, మరోవైపు జగన్ మోహన్ రెడ్డి బిజెపికి బానిసలుగా మారారన్నారు. రాష్ట్రంలో ట్రయాంగిల్ స్టోరీ నడుస్తుందని చంద్రబాబు బహిరంగంగా పొత్తు పెట్టుకుంటే జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారన్నారు. నేను పులిని అని చెప్పుకునే జగనన్న బిజెపి దగ్గర పిల్లిగా మారారన్నారు. పంట నష్టపోయిన ఏ రైతుకు జగన్ ప్రభుత్వం న్యాయం చేయలేని పంట నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. ప్రతి సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు ఒక్క జాబ్ క్యాలెండర్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్నికల ముంగిట డీఎస్సీ ప్రకటించి చేతులు దులుపుకున్నారన్నారు. సిద్ధం అంటూ ప్రజల్లోకి వస్తున్న జగనన్న దేనికి సిద్ధం.మళ్లీ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మంగళసూత్రాలు ముస్లింలకు ఇస్తారని మాట్లాడటం విషం చిమ్మటమే అన్నారు. బీజేపీ మతం పేరుతో చిచ్చు పెట్టి ఆ మంటలో చలికాచు కోవటమే తెలుసు అన్నారు. ఒక మతాన్ని అవమానించి ఇంకో మతాన్ని రెచ్చగొట్టడమే తెలుసన్నారు. మీరు గుజరాత్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని మంగళసూత్రాలు, ప్రధానిగా ఉన్నప్పుడు మణిపూర్‌లో ఎన్ని మంగళసూత్రాలు తెగాయో చెప్పాలన్నారు. దేశంలో అభివృద్ధి చేసేంది ఏమీ లేక అప్పులు చేసి మతాల పేరుతో రాజకీయాలు చేస్తూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ 7 వేల కి.మీ ఐక్యత కోసం ప్రజల భవిష్యత్తు కోసం పాదయాత్ర చేశారన్నారు.

ఒక్క కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుందన్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటు హక్కును ఎట్టి పరిస్థితిలో దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. ఎవరు డబ్బులిచ్చినా తీసుకుని ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీకే వేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 10 ఏళ్లు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. మీ బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా, వికలాంగుల పెన్షన్లు 6000కు పెంచాలన్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం ను, బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబును అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. జేడీ శీలం లాంటి వ్యక్తి ఎంపీగా ఎన్నికైతే పార్లమెంట్‌లో మీ సమస్యలతో పోరాటం చేయగల సత్తా ఉన్న నేత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు, నాయకులు దొనేపూడి దేవరాజ్, పఠాన్ రాజేష్, చింతా బాబూరావు, బక్కా రోశయ్య, దండు రేణుక, శీలం సాగర్, రవి తదితరులున్నారు.

పల్లెకు పోదాం చలో..చలో

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులు ప్రత్యర్థుల బలాలను అంచనా వేస్తూ మరోవైపు తమకు వ్యతిరేకంగా నిలిచిన పార్టీ అభ్యర్థుల వీక్ పాయింట్లపై దృష్టి సారిస్తూ ప్రచార బరిలో దిగుతున్నారు. వీటితో పాటు అభ్యర్థుల ఓటింగ్ బలం తమకు వచ్చే ఓటింగ్ శాతంపై ఇప్పటి నుంచే బేజారు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఓటు బ్యాంకుపై కన్నేసేందుకు సిద్ధమవుతున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లో ఓటు బ్యాంకు వివరాలను ఎవరికి ఎంత అనేదానిపై అన్వేషిస్తున్నారు. టీడీపీకి ఏ ఊరిలో ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది. వైసీపీకి ఏ ఊరిలో ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది దానిని ఎలా చీల్చాలి, వాటిని మనవైపు ఎలా మలుచుకోవాలనే దానిపై బరిలో ఉన్న అభ్యర్థులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు డబ్బుతో కుల బలంతో ఓట్లు చీల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోపక్క పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. మొత్తం మీద ప్రచార హోరు జిల్లాలో హోరెత్తుతుంది. గత వారం రోజుల నుంచి ఎండల తీవ్రత కూడా ఎక్కువగా ఉంది. అయినా లెక్కచేయకుండా ప్రచారం కొనసాగిస్తున్నారు.

గొట్టిపాటి లక్ష్మి గెలుపునకు సహకరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె సోదరుడు గొట్టిపాటి భరత్ అన్నారు. ముండ్లమూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం రాత్రి గొట్టిపాటి రాంబాబు అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముండ్లమూరు మండలానికి గొట్టిపాటి కుటుంబానికి విడదీయరాని బంధం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే దర్శి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. మా తాత గొట్టిపాటి హనుమంతరావు, మా తండ్రి గొట్టిపాటి నరసయ్యను ఆదరించినట్లు మా సోదరి గొట్టిపాటి లక్ష్మిని ఆశీర్వదించి గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రతిక్షణం ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు మా బాబాయి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు, మాజీ టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి కొక్కెర నాగరాజు, ఒంగోలు టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి కొర్రపాటి బుచ్చిబాబు, మేదరమెట్ల నారాయణస్వామి, బోడపాటి దిలీప్, బేతపూడి రామారావు, మానం నాగేశ్వరరావు, కుమ్మిత పేరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరుస చేరికలతో టీడీపీలో జోష్

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన 12 ముస్లిం కుటుంబాలు మంగళవారం యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనువాసులు ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పచ్చ కండువులు కప్పి పార్టీలోకి సాదరంగా ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పించబడుతుందన్నారు. టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా వివరించి 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌస్ బాషా, షేక్ నాయబ్ రసూల్, పిడుగుశ్రీనివాసులు, ముబీన మౌలాలి, మాచర్ల రెహమాన్, వాయినేని రాఘవ, షేక్ చిన్న హజరత్ తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో గడపగడపకు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు గ్రామపంచాయతీలో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సతీమణి నందినమ్మలకు కురిచేడు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. తూర్పు పడమట హరిజనవాడ పాలెంలో ఎస్సీ కాలనీ ముదాంబజార్ దర్గా సెంటర్ ఎస్టి కాలనీ పాకనాటి రెడ్ల బజారులో ఎన్నికల ప్రసారం ముమ్మరంగా నిర్వహించగా వేలాది మంది మహిళలు ప్రజలు వీరితో పాటు గడపగడపకి నడిచి మన ఎమ్మెల్యే అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. స్పందించిన ప్రజలు రాష్ట్రంలో జగనన్న ఉండాలి దరిశిలో శివన్న గెలవాలని ప్రజలు ముక్తకంఠముతో నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బూచేపల్లి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏడు కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు సర్పంచ్ దారపనేని కొండబాబు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపిలో చేరారు. వారికి ఎన్డిఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పచ్చ కండువులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొఇలా నరసింహారావు చౌదరి, నుచ్చుపొద ఉప సర్పంచ్ గోళ్ల వెంకటేశ్వర్లు, బంక ఏబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ పిరికిటికి పుత్రవియోగం

నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చిలంకూర్ ఎంపీటీసీ పిరికిటి సుబ్బరత్నమ్మ కుమారుడు నాగసాయి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు నాగ సాయి పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఎంపీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

36 మద్యం బాటిళ్లు పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో విస్తృత తనిఖీలలో భాగంగా మంగళవారం ఎస్ఐ ఎం సైదా బాబు ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో దాడులు నిర్వహించి 36 అక్రమ మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదా బాబు తెలిపారు. ఎవరి వద్దనైనా మూడు బాటిల్స్ మించి ఉన్నచో కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సైదా బాబు హెచ్చరించారు.

మాదిగల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర- ఒంగోలు : రాష్ట్రంలో మాదిగల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తెలుగుదేశాలకు ఓటు వేసి గెలిపించాలని ఏపీ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వర్రావు మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రంలో మాదిగలు పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికలకు ముందు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలను నిలువునా మోసం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ సమయంలో ఉద్యోగ రంగాల్లో చంద్రబాబు హయాంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా మాదిగ, ఉప కులాలకు 22,500 ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబు హయాంలోని సంక్షేమ రంగాల్లో 25 జీవో తెచ్చారన్నారు. రాజకీయాలలో కూడా మాదిగలకు తగు ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ నే అన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జై మాదిగ సేవా సమితి ఫౌండర్ కొలమల బెంజిమెన్, చర్మకారుల సంఘం నాయకులు వేజర్ల సుబ్బారావు, వనం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక భాగ్యనగర్ తోటలోని నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం ఎన్ పెద్దిరెడ్డి, కోఆర్డినేటర్స్ జగన్మోహిని, రిషిత, బ్రాంచ్ ప్రిన్సిపల్ వేదవతి, వాసంతి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం చిన్నారుల నృత్యాలతో అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎలా నడుచుకోవాలి, పిల్లల భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దాలి, సరైన జీవన విధానం పిల్లల అలవర్చుకునే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో తెలిపారు. విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించడం నారాయణ విద్యాసంస్థలను సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణంలో వైసీపీకి ఎదురు దెబ్బ

టీడీపీలోకి దప్పిలి కాశిరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. పట్టణానికి చెందిన వైసిపి ముఖ్య నాయకుడు దప్పిలి కాశిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతూ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో అశోక్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తానన్నారు.

ఉగ్ర నరసింహారెడ్డి

నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం జరిగే నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని తెలుగుయువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, టిడిపి జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు గుడిపాటి ఖాదర్, ఒంగోలు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం 9:30 గంటలకు అమరావతి మైదానం నుంచి నామినేషన్ భారీ ర్యాలీ ప్రారంభ మవుతుందన్నారు. కావున కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు మహిళలు యువత అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తాం : లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దేవాలయ పాలకవర్గాలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించేందుకు మన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లో నాయి బ్రాహ్మణులకు షాపులు కేటాయిస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇంటి స్థలం కేటాయిస్తామని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి పట్టణంలో చిరు వ్యాపారులతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరెంట్ బిల్లుల పెంపు, గ్యాస్ ధరల పెంపు, పెట్రోల్ డీజిల్ పెంపుతో సామాన్యులు బతకలేకపోతున్నామని పలువురు మన గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తేవడం జరిగింది. దీనిపై స్పందించిన లక్ష్మి రాబోయేది మన ప్రభుత్వమే మన ప్రభుత్వంలో పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పేదల బతుకుల్లో మార్పు కోసం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందనున్నాయని వివరించారు. . ఆమె తెలుగుదేశం అభ్యర్థిలా కాకుండా ఒక కుటుంబ సభ్యురాల్లాగా మంగళవారం తన కుమారుడిని తీసుకొని కటింగ్ కోసం ఒక బార్బర్ షాప్‌కు వెళ్లడం పెద్ద ఎత్తున ఇక్కడకు ప్రజలు చేరుకోవడం ఆమె సింప్లుల్గా ఉన్న పద్ధతి చూసి పలువురు ప్రజలు మెచ్చుకున్నారు. ఆ బార్బర్ షాప్ యజమానితో సాదాసీదాగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు, . ఈ కార్యక్రమం నారపుశెట్టి పిచ్చయ్య, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తూర్పు వెంకటాపురంలో లక్ష్మి ప్రచారం

దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తూర్పు వెంకటాపురం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

టీడీపీలో భారీ చేరికలు

దర్శి నియోజకవర్గంలో వైసీపీని వీడి టిడిపి లోకి భారీ చేరికలు జరుగుతున్నాయి. మంగళవారం రాజంపల్లి గ్రామం నుండి 20 కుటుంబాలవారు చేరారు వీరికి గొట్టిపాటి లక్ష్మి సోదరుడు భారత్ పార్టీ కాండువాలు కప్పి వారిని ఆహ్వానించారు ఈ కార్యక్రమం లో గొర్లశ్రీను, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతో ప్రతి కుటుంబానికి మేలు

- ఎన్నికల్లో ఆదరించండి
- కొండెపిని అభివృద్ధి చేసి చూపిస్తా
- మంత్రి సురేష్

విశాలాంధ్ర-జరుగుమల్లి : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కులమతాలు పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరలా ఆశీర్వదించాలని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జరుగుమల్లి మండలంలోని పలు గ్రామాల్లో సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు చోట్ల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆర్థిక లబ్ధి చేకూరిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసీపీని ఆదరించి తమను గెలిపిస్తే కొండెపి నియోజకవర్గ అభివృద్ధి రూపు రేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొనలేక తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన, బీజేపీలను కలుపుకొని వస్తున్నారని, జగన్ ఒక్కడిపై ఎదుర్కొనే ధైర్యం లేదన్నారు. ప్రజల్లో జగన్మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి చివరకు జగన్మోహన్‌రెడ్డిపై హత్యాయత్నంకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. అయినా ప్రజలు జగన్‌వైపే ఉన్నారని మరలా అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను ఆదిమూలపు సురేష్ వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నియోజకవర్గంలో గత కొన్నాళ్లుగా అభివృద్ధి జరగలేదని, తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా ఎన్నికల్లో పనిచేస్తున్నారని, మీ అందరి ఆశీర్వాదం, దీవెనలతో మే 13న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

కనిగిరి టీడీపీలో కొనసాగుతున్న వలసల జోరు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌కు సన్నిహితులు జంగాలపల్లి గ్రామానికి చెందిన బొడ్డు వెంకటేశ్వరరావు, మానం రంజిత్ కుమార్ సారథ్యంలో కనిగిరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు. బొడ్డు వినోద్, చెనికల ప్రభాకర్, బొడ్డు దానమయ్య, పాముల సుధాకర్, నాగం నాగరాజు లకు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, మాలకొండయ్య (పెద్దాయన) మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్ (బ్రదర్స్) పాల్గొన్నారు. బుధవారము జరిగే నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.

ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నేడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్‌కి అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ నాయకులు కోరారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, దేవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి,మువ్వ రంగసాయి యాదవ్,గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య,చావలి వెంకటేశ్వర్లు,చీకటి వెంకట సుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, కుందురు నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,సర్పంచ్ కూడలి దశరథ,సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, బ్రహ్మాగౌడ్,గాయం కృష్ణారెడ్డి, బాల నారాయణ యాదవ్, పెంచికల రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి,తాతపూడి బుజ్జి,బలసాని కోటయ్య, మాసేపోగు ఎర్రయ్య,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, యలనాటి చిన్న కోటయ్య,మల్లెల తిరుపతయ్య, శ్యామల పాలు వెంకటేశ్వర్లు కలిసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా హనుమంతునిపాడు మండల టీడీపీ నాయకులందరూ కలిసి కోరారు.

కంకరవానిపల్లెలో టీడీపీకి షాక్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ గ్రామ పంచాయతీ కంకరవానిపల్లె గ్రామానికి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి గిద్దలూరు వైకాపా అసెంబ్లీ అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కుందురు కల్పనరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొమరోలు జడ్పీటీసీ సారె వెంకట నాయుడు, చింతలపల్లె సర్పంచ్ సారె జనార్దన్ నాయుడు వైస్ ఎంపిపి షేక్ నన్ను తాటిచెర్ల మోటు ఎంపిటిసిలు కామూరి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరాజు, మండల సచివాలయ జెసియస్ కన్వీనర్ వీరంరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెం నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం నామినేషన్ సందర్భంగా దోర్నాల మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు దోర్నాల మండలంలోని వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రాచర్ల మండలంలో వైసీపీకి భారీ షాక్

150 కుటుంబాలతో టీడీపీలోకి చేరిన ఎంపీటీసీ

విశాలాంధ్ర-గిద్దలూరు : రాచర్ల మండల వైసీపీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం, అనుమలవీడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు చప్పిడి శ్రీనివాసులు మరియు అతని ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గారికి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మున్ని, ఉస్మాన్, పాలకవీటి బాలక్రిష్ణ, వేమూరి మోహన్, చప్పిడి హరీష్, కందిమల్ల వెంకట నారాయణ, షేక్ హరీష్, మస్తాన్ బాయ్, జమాల్, శనిగ ఈశ్వరయ్య, పంకా నారాయణ, జెట్టి పుల్లయ్య, శివ, షేక్. యూనస్, మియాజ్ గారి మహబూబ్ భాషా, వలి, తంగెళ్ళ, దాసు ఐతరాజు,షేక్ చిన్న కాశిం వలి, షేక్ గౌస్, ఆటో నాగేశ్, శనిగ కోటయ్య, తిరుమలయ్య, దాసు పోలురాజు, పెద్ద నాగయ్య బ్రదర్స్, నల్లగట్ల క్రిష్ణమూర్తి, బీరబోయిన మస్తానయ్య, సొంటం రమణా రెడ్డి, భషీర్, కటారు ఓబుల్ రెడ్డి, గాజుల గౌస్, గోన ప్రసాద్ రావు, రూబెన్, బొడ్డు పెద్ద రంగయ్య, విజయ్ కుమార్, జయరాజు, ప్రసాద్ రమణయ్య, కొమ్మునూరి యాకోబు, రేపల్లే జయరాజ్, రాజేష్, పాపితొట్టి చెన్నక్రిష్ణయ్య, వెంకటయ్య మరియు యూత్ డి. నాయబ్ రసూల్, కిరణ్, రియాజ్, బాబు, రాజయ్య, అలి, ఇమ్రాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎంఈఓలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పదవ తరగతి పరీక్షల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవోలు అభినందించారు స్థానిక ఎంఆర్సి భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే సుమశ్రీ 587మార్కులు సాధించగా ఉప్పుగుండూరు ఆక్స్ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు కె కళ్యాణ్ కుమార్ 593,ఏ నవ్య 592,జి బి వెంకట సాయి 592 ,ఏ వెన్నెల 591,టి రమ్య 591,కె తేజ్ ప్రతాప్ 591 మార్కులు సాధించగా ఎంఈఓలు తిరుమల శెట్టి రవి ఈమని రమణయ్య అభినందించారు.

'ఉగ్ర' సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

30 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలో కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరారు. సీఎస్‌పురంలో జరిగిన చేర్పుల కార్యక్రమం సందర్భంగా వైసీపీ నాయకుడు ఆళ్ల లక్ష్మయ్య ఆధ్వర్యంలో సుమారు 25 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మండల వైయస్ఆర్ సీపీ టౌన్ అధ్యక్షులు కాపు నాయకుడు తోట నారాయణ ఆధ్వర్యంలో మరో ఐదు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మంగళవారం స్థానిక యాదవ బజారులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో వీరందరినీ పార్టీలోకి ఆహ్వానించి టీడీపీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నెక్స్ట్ ముఖ్యమంత్రి కావాలని, కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అయితే కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, తామంతా వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నామని వారు తెలిపారు. మంగళవారం పార్టీలో చేరిన సందర్భంగా సీఎస్‌పురంలో యాదవ బజారులో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, సీఎస్‌పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, టీడీపీ నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, జి వెంకటరామరాజు, చావా సుబ్బయ్య, తోట నారాయణ, తోట చిన్న, ఎస్ రమేష్, తోట వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటాద్రి, బందారు వెంకటరామయ్య, బందారు మల్లికార్జున, గువ్వల చలపతి, ఆళ్ల గంగయ్య, ఆళ్ల గంగురాజు, జనసేన నాయకులు సంగిశెట్టి సాయి, సంగిశెట్టి వరలు, ఊసా అల్లూరయ్య, ఊసా చందు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్

విశాలాంధ్ర-పర్చూరు: వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్ పత్రాలను ఆర్ఓ గంధం రవీందర్‌కు మంగళ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనగా ర్యాలీగా బొమ్మల సెంటర్‌కు చేరుకొని సంక్షేమ పథకాలను విశదీకరించారు. ఆశీర్వాదించాలని కోరారు. డప్పువాయిద్యాలతో ర్యాలీ సాగింది. కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్, చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్, పూర్వ ఇన్‌చార్జి రావి రామనాథంబాబు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

ఎస్సై దురుసు ప్రవర్తనపై ఎమ్మెల్యే ఫిర్యాదు

విశాలాంధ్ర-పర్చూరు: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు మంగళవారం ఆర్వో కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్‌ను విధులు నిర్వహి స్తున్న ఎస్సై నాగశివారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని సమా చారం అందించారు. ఎస్సై తీరును ప్రశ్నించిన ఏలూరి బూతులు తిట్టే అధికారం ఎవరిచ్చారని, ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఆర్వో రవీందర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి, ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఏలూరి సాంబశివరావు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వ హించాలని తెలిపారు. వీరివెంట పార్టీ నాయకులు ఉన్నారు.

యడం నామినేషన్‌కు తరలి వెళ్లిన వైసీపీశ్రేణులు

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు వైకాపా అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్ కార్యక్రమానికి మార్టూరు మండలం నుంచి వైఎస్ఆర్ అభిమానులు తరలి వెళ్లారు. మార్టూరు మండల కేంద్రం నుండి 150 కార్లు మండలంలోని ఇతర గ్రామాల నుండి 153 కార్లు 20 బస్సులతో ప్రజలు తరలి వెళ్లినట్టు స్థానిక వైకాపా నాయకులు మహమ్మద్ రఫీద్ తెలిపారు. తీన్మార్ బ్యాండ్ మేళతాళాలతో మార్టూరులో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఏర్పాట్లతో పర్చూరు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

విశాలాంధ్ర-పీసీపల్లి : పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను చాటారు. కార్పొరేట్‌కు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి మన్నలు అందుకు న్నారు. పిసిపల్లి మండల వ్యాప్తంగా పెదఇర్లపాడు గుంటుపల్లి పీసీపల్లి కేజీబీవీ నేరేడుపల్లి మురుగమ్మి పెదఅలవలపాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఫలితాల్లో మెరి శారు. పెద ఇర్లపాడు గుంటుపల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బట్టురెడ్డి షణ్ముఖ రెడ్డి భూమిరెడ్డి మమత 586 మార్కులు సాధించి మండల ప్రస్తుగా నిలిచారు. రెండవ స్థానంలో పీసీపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన సిహెచ్ మధు తేజ 585 మూడో స్థానంలో పెదఅలవలపాడు ప్రభుత్వ పాఠ శాలకు చెందిన వై నాగనందిని 582 మార్కులు సాధించినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 336 మంది విద్యార్థులకుగాను 335 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ఈర్ల గంగమ్మ తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని నక్క బొక్కలపాడు పంచాయతీ పరిధిలో వెలసి భక్తుల పాలిట కొంగు బంగారమై భాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ వార్షిక తిరునాళ్ల మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వ హించారు. స్థానిక ఈర్లకొండ వద్ద వేంచేసియున్న గంగమ్మ తల్లి ఆలయానికి ఘనమైన చరిత్ర ఉంది. ఇక్కడ నుండే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్టీల్ గ్రే గ్రానైట్ ఉత్పాదన కొనసాగుతుంది. కాలానుగుణంగా పలు ప్రముఖ గ్రానైట్ కంపెనీలు గంగమ్మ ఆలయం కొండ చుట్టూ క్వారీలు నిర్వహిస్తున్నారు. అమ్మ వారిని కొలిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అనే నమ్మకంతో గ్రానైట్ క్వారీ యజమాన్యం సిబ్బంది ఇతర జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు నిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తుం టారు. వార్షిక తిరునాళ పురస్కరించుకొని ఈర్ల గంగ మ్మ ఆలయం మూలవిరాట్టు నక్కబొక్కలపాడు గ్రామం నుంచి సోమవారం రాత్రి బొల్లావుల ఊరేగింపుతో అమ్మ వారికి పసుపు,కుంకుమ,గాజులు,చీర తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వార్షిక తిరునాళ సంద ర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నికల కోడు అమల్లో ఉండడంతో విద్యుత్ ప్రభలకు అనుమతి లేక పోవడంతో కేవలం చెక్కభజనలో కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆల యం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సంతమాగులూరు సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో 65 మంది పోలీసు సిబ్బంది భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ముమ్మరంగా టీడీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, గన్నవరం, పూనూరు, వింజనంపాడు, అనంతవరం, చింతపల్లి పాడు, యనమదల జాగర్లమూడి, మున్నంగివారిపాలెం తదితర గ్రామాలలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఇంటింటికి వెళ్లి పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు,బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వృద్ధులకు రూ.4000 పెన్షన్, వికలాంగులకు రూ.6000, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతు భరోసా, పిల్లలకు ఫీజులు వంటి పథకాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా వైసీపీ ప్రభుత్వం చేసింద న్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య, వజ్జా సుబ్బరామయ్య, కోరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, సింగ్ చంద్రశేఖర్, కర్లపూడి నారాయణస్వామి, బోయపాటి సాంబశివరావు ఈరప్పనేని వాసు, జనసేన మండలాధ్యక్షుడు గనిపిశెట్టి అయ్యప్ప, బత్తుల శివాజీ, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, నిమ్మల సాంబశివరావు, పేరవల్లి వెంకట్రావు, ఈదల అనిల్ కుమార్, పత్తిపాటి వేణు బాబు, సోమేపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు కొండయ్య నామినేషన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గ తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఎం.ఎం కొండయ్య గురువారం నామినేషన్ వేయనున్నట్లు టీడీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి నియోజకవర్గంలోని పార్టీల శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని బుర్లవారిపాలెం గ్రామస్థులు 50 కుటుంబాల వారు బుర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,అనుమల్లి పేటలో తొలిసారి ఓటు హక్కు పొందిన యువత తెదేపా,భాజపా,జనసేన పార్టీల చీరాల నియోజకవర్గ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యకు మద్దతు తెలిపారు. వారికి యువనాయకులు మహేంద్రనాథ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో కొండయ్య విజయానికి కృషి చేయాలన్నారు. టీడీపీ యువనాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో కొత్తపేట ప్రసాద్ నగర్‌లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. తెలుగు ప్రొఫెషనల్ వింగ్ మేము సైతం కొండన్న కోసం సైకిల్ యాత్రను నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ఎన్డీఏ అభ్యర్థి కొండయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెదేపా అభ్యర్థి కొండయ్యను ఆదరించాలని కోరారు. మండలంలోని ఈపురుపాలెం పంచాయతీలో క్రైస్తవ ప్రార్థనల్లో కొండయ్య పాల్గొని వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడాలని, రాష్ట్రాభివృద్ధికి, మన ప్రాంత అభివృద్ధికి భాజపా,జనసేన పార్టీలు బలపరచిన తెదేపాను ఆదరించి గెలిపించాలన్నారు. వాకావారిపా లెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్‌జన్ గ్లోబల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-శింగరాయకొండ : స్మార్ట్‌జన్ గ్లోబల్ స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్సను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు వివిధ నృత్యాలు, ఈవెంట్స్ లలో పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిని డాక్టర్ సతీష్ బాలబాలికలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్సను బహుకరిం చారు. యాజమాన దంప తులు స్పందిస్తూ విద్యార్థుల ఓవరాల్ డెవలప్‌మెంట్ కోసం నిబద్ధతతో కృషి చేస్తామని డాక్టర్ గీతారాణి మరియు శ్రీనివాసరావు ప్రకటించడంతో ప్రిన్సిపాల్ కె లలిత వారికి కృతజ్ఞతలు తెలిపారు. పేరెంట్స్ కూడా ఈ కార్యక్రమం యెడల ఎంతో ఆసక్తిని కనబరిచారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన గంగ పుత్రులు

విశాలాంధ్ర - చీరాల : పదో తరగతి ఇంగ్లిష్ మీడియంలో గంగా పుత్రులు మంచి ఫలితాలు సాధించారని ఏఎంజి సంస్థ డైరెక్టర్లు అరుణ్ కుమార్,మహంతి అన్నారు. చీరాల వాడరేవు ఏఎంజి పాఠశాల విద్యార్థులు సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంజి పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు 87 మంది హాజరవ్వగా 10మంది విద్యార్థులు 500లకుపైగా మార్కులు సాధించారన్నారు. స్కూల్ ఫస్ట్ అర్రిబ్లి వాత్సల్య 564,సెకండ్ సున్నపు అనుష547, థర్డ్ కందాల గౌతం 543 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో ఫస్ట్ క్లాసులో 65మంది విద్యార్థులు, సెకండ్ క్లాసులో 12మంది థర్డ్ క్లాసులో ముగ్గురు విద్యార్థులు పాస్ అయ్యి 92శాతం పాస్ అయ్యారన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

వీసీకే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగులగడ్డ చంద్రశేఖర్ నామినేషన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వీసీకే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగులగడ్డ చంద్రశేఖర్ మంగళవారం నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో చంద్రశేఖర్ మట్లాడుతూ మతతత్వ పార్టీగా ఉన్న బీజేపీని గద్దె దింపడానికి వీసీకే పార్టీ ఏర్పడిందన్నారు. ఇండియా కూటమిలో ఉన్న 26 పార్టీలలో వీసీకే ఒకటన్నారు. ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి బీజేపీని నిలదీసి అడిగే స్థితిలో లేరని ఆరోపించారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయలేకపోతున్నారన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానా లను అవలంభిస్తోందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి వారి రాజ్యాంగాన్ని తయారు చేస్తున్నారన్నారు. పార్ల మెంటులో దళితుల కోసం పోరాడుతున్నది ఒకే ఒక ఎంపీ వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు తిరుమావలన్ మాత్రమే అన్నారు. రాబోవు ఎన్నికలలో బీజేపీకి తెలుగుదేశం, జనసేన, వైసీపీ సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ నలగల చంటిబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబుల కష్టాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఈ క్యూ చూసి రేషన్ షాప్ వద్ద లేదా సినిమా థియేటర్ వద్ద ప్రజలు ఎదురుచూస్తున్నారని అనుకుంటే మీరు పొరబడ్డట్టే. ఈ వరుస ప్రభుత్వం మద్యం దుకాణం ముందుంది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో దుకాణదారులకు ఇచ్చిన టార్గెట్‌కు మించి మద్యం అమ్మకాలు జరపకూడదని నిబంధన ఉండటంతో పగటిపూట వారి టార్గెట్ పూర్తి చేసుకొని సాయంత్రం సమయానికి ఉన్న రెండు దుకాణాలలో ఓ దుకాణాన్ని మూసివేస్తున్నారు. దీనితో ముందు బాబుల కష్టాలు వర్ణనాతీతం. సాయంత్రం సమయానికి కూలీలు చేసుకునే ప్రజలు ఒక క్వార్టర్ కొనుక్కునేందుకు దుకాణానికి వచ్చి మందు దొరకక దుకాణదారులను ప్రభుత్వాన్ని నోటికి వచ్చినట్టు తిదుతూ కనిపిస్తున్నారు. ఆప్కారి శాఖ ఎలక్షన్ కమిషన్ ఈ సమస్యపై దృష్టి సారించి నిత్యం మందు తాగేవారికి అసౌకర్యం కలగకుండా చూడాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

పెనుమూడి వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - రేపల్లె : రానున్న ఎన్నికలలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని, రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి డాక్టర్ గణేష్‌ను గెలిపించుకునేందుకు పెనుమూడి సచివాలయంలో వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనా మాలను చేశారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : క్రీడలతో శారీరక దారుఢ్యం లభిస్తుందని ఒంగోలు రూరల్ సీఐ టివిఎస్ అజయ్ కుమార్ అన్నారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో అడ్వాన్సుడ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఏఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. వేసవి సెలవుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం క్రీడాకారులను సిఐ పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కొంజేటి సురేష్ బాబు, మాదాసు రాంబాబు నిర్వాహకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు సి కింగ్స్ ఉప్పుగుం డూరు యు సి సి ఉప్పుగుండూరు, జీఎంసిసి కొత్తపట్నం ఎన్ సి వై ఎఫ్ నిడమానూరు జట్ల మధ్య జరుగగా యుసిసి ఉప్పుగుండూరు, జీఎంసిసి కొత్తపట్నం జట్లు గెలుపొందాయి.

సంక్షేమ ప్రదాత చంద్రబాబు

దాక్టర్ దోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే అది ఒక్క దూర దృష్టి కలిగిన నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో పొన్నలూరు గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీకి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ల లాంటివి అన్నారు. ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వలస పక్షిగా ఇక్కడికి వచ్చి ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరు 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు మీ పవిత్రమైన ఓటు సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. పల్లబోతు కోటే శ్వరరావు, పల్లపోతు మాధవరావు తదితరులు పార్టీలో చేరారు.

కరణం గెలుపు కోసం మేమంతా సిద్ధం..

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించేందుకు మేమంతా సిద్ధమని చీరాల రెండవ వార్డు నాయకులు అన్నారు. 2వ వార్డు, అయోధ్య నగర్‌లోని నాయకులు చీరాల వైఎస్సార్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ చీరాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న కరణం వెంకటేష్‌కు తామంతా మద్దతుగా నిలిచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిం చేందుకు సిద్ధమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డికి చీరాల ప్రజలందరు మద్దతుగా నిలిచి వైఎస్ఆర్‌పీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమోతి, దాస్, మోహన్, అజయ్, చింటు, రాకేష్, జాన్ వెస్లీ, ప్రణాయ్, రాజశేఖర్, మరియదాస్, సన్నీ, వందనం, పవన్, బాబీ, ప్రదీప్, రవి, చెర్రీ, విజయ్, బోచి, సల్మాన్,బద్రి,ప్రిన్స్,మహేష్,ఎడ్విన్,షాలెం,సజీ,ఫ్రాంక్లిన్,ఆనంద్,చిన్ని రాజా,జగదీష్,అక్షిది, జిలాని, నజీర్, రిక్కి బాబీ, రాజు, వినయ్, సాయి, శివ, రమ్య, సమంత, హేమంత్, అయోధ్యనగర్ నాయకులు బండ్ల మోహన్, జకుల నాగేశ్వరరావు, బండ్ల జీవేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలు సంక్షేమానికే సూపర్ సిక్స్ పథకాలు: స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : పేదలు సంక్షేమానికే చంద్ర బాబు సూపర్ 6 పథకాలు అని కొండెపి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి అన్నారు. మండలంలోని తూర్పు నాయుడు పాలెంలో ఎమ్మెల్యే స్వామి స్వగృహంలో మంగళవారం కారుమంచి గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు ఈదర ప్రభాకర్, మేడికొండ రవీంద్ర ఆధ్వర్యంలో వైసిపి నుంచి ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన చూసి వైసిపి శ్రేణులు చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టిడిపిలోకి వలస వస్తున్నారు. చంద్రబాబు ఒక విజన్ నాయకుడు అని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పాత కొత్త నాయకులను కలిపి సముచిత స్థానంతో కొండెపి నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తాం. నాయకులు కార్యకర్తలు సమస్యలు పరిష్కారం చేస్తాం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు సూపర్ 6 పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం. రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి. రాష్ట్ర అభివృద్ధికి టిడిపి పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది. టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్.అనుమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జలకళ పథకం కాగితాల్లోనే అమలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల కేంద్రమైన బల్లికురవ గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా మంగళవారం గొట్టిపాటి కమల కిషోర్(బాబి) ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమల్ కిషోర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చామని జగన్ రెడ్డి గొప్పలు చెప్పారని నిధుల కొరతతో పంచాయతీల్లో కరవు రాజ్యమేలుతోందని రాష్ట్ర ప్రభుత్వం నిధుల్ని దారి మళ్లించడంతో పంచాయతీలు పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావన్నారు. జగన్ సర్కార్ రైతులకు సరైన సమయానికి సాగునీరు అందించలేక పోతోందని నీరు అందక పంటలన్నీ ఎండి పోతున్నాయంటూ అన్నదాతలు అల్లాడి పోతున్నారన్నారు. పెట్టుబడంతా బూడిదలో పోసిన పన్నీరవుతుందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం లాభమని చెప్పడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపుపై ఆ రోజు విషప్రచారం చేసిన జగన్ రెడ్డి ఈ రోజు అవే మీటర్లు రైతులకు మేలుచేస్తాయనడం హాస్యాస్పదమన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ టీడీపీ హయాంలో అద్దంకి నియోజకవర్గంలోని సన్న,చిన్నకారు రైతులకు దాదాపు 4500పైచిలుకు జలసిరిబోర్లు వేయించి దన్నుగా నిలిచారన్నారు. రైతులకు ఉచితంగానే బోర్లు వేసేందుకు నియోజకవర్గానికి ఒక బోరు బండి కేటాయిస్తానని అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీ ఆచరణలో ఎక్కడ అని ప్రశ్నించారు. వైఎస్సార్ జలకళ పేరుతో 2లక్షల బోర్లు వేస్తామని ప్రగల్భాలు పలికి చివరకు కాగితాల్లోనే పథకం అమలు చేసిన చేతకాని ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - రేపల్లె : ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలు అయినట్లు హేలా షరోన్ తెలిపారు. భారత చైతన్య యువజన పార్టీ తరపున అంగిరేకుల ఆదినారాయణ,ఇండియన్ ప్రజా బంద్ పార్టీ తరఫున మెరుగుపాల సదాశివరావు,జై భారత్ నేషనల్ పార్టీ తరఫున ఏ.రామరాజు,స్వతంత్ర అభ్యర్థులుగా బొద్దు నాగేశ్వరరావు, న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు, నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. దీంతో ఇప్పటివరకు 10 మంది రేపల్లె నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులుగా నామినేషన్లు అందజేశారని ఆమె వివరించారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు సమయం ఉందని ఆర్‌ఓ తెలిపారు.

దద్దాల నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 25న కనిగిరిలో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆర్డీవో కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేయనున్నందున మండలంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలియజేసినట్లు మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి తెలిపారు.

సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-సింగరాయకొండ : పదవతరగతి పరీక్ష ఫలితాలలో పాత సింగరాయకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. కత్తి కిరణ్ 539 మార్కులు, ఆర్వి రేవతి 520 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. మొత్తం 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగ 14 మంది ఉత్తీర్ణత సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుధాకర్, ప్రధానోపాధ్యాయిని పద్మజ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గట్టుపల్లి గోపాలరావు మంగళశారం సంతనూతలపాడు నియోజకవర్గ ఆర్.ఓ. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. వీరు నామినేషన్ను నాలుగు మండలాల నుంచి అభిమానులు విచ్చేశారు. వీరితోపాటు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ హరి, పాలడుగు రమేష్, శంకర్,సుధీర్,వంశి, అశోక్,అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై నాగశివారెడ్డి దురుసు ప్రవర్తన

- ఎమ్మెల్యే ఏలూరి ఎస్పీకి ఫిర్యాదు
- షోకాజ్ నోటీస్ జారీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్సై నాగ శివారెడ్డి దుర్భషలాడారంటూ టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు పర్చూరు ఆర్వో కార్యాలయానికి రాగా అప్పటికే ఎమ్మెల్యే ఏలూరికి ప్రపోజర్‌గా పర్చూరు టీడీపీ మండల అధ్యక్షుడు షంషుద్దీన్ , అడ్వకేట్ కొల్లా నరేందర్ కార్యాలయంలో వేచి ఉన్నారు. అయితే ముందుగా ఎమ్మెల్యే ఏలూరి నిన్న వేసిన నామినేషన్‌కు ప్రమాణం చేసేందుకు లోనికి వెళ్లారు. రెండవ సెట్ నామినేషన్‌కు వేచి చూస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షుడు షంషుద్దీన్ పై ఎస్ఐ నాగ శివారెడ్డి ఒక్కసారిగా రెచ్చిపోయారు. ఇక్కడ ఎందుకు ఉన్నావురా అంటూ అసభ్య పదజాలంతో కేసు పెట్టి లోపల వేస్తా అంటూ దూషించాడు. ఎస్ఐ దురుసు ప్రవర్తనతో అక్కడున్న టీడీపీ శ్రేణులు నాయకులు మిన్నకుండిపోయారు. టిడిపి నేతలపై ఎస్సై నాగ శివారెడ్డి వ్యవహరించిన తీరు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అక్కడికి చేరుకున్నారు. మా పార్టీ నేత నా ప్రపోజర్ పై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. బూతులు ఎలా తిడుతావు బూతులు తిట్టే అధికారం నీకు ఎవరు ఇచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కి దుర్భషలాడల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలు ప్రకారం ఐదుగురు వెళ్లాల్సి ఉన్న ఒక్కడినే వెళ్లానని రోడ్డుపై నడిచే అధికారం ఎవరికి లేదా అంటూ ఎమ్మెల్యే ఏలూరి ఎస్సైని ప్రశ్నించారు. ఎస్ఐ శివారెడ్డి తన తప్పును కప్పించుకునే ప్రయత్నం చేయడంతో ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

- ఇటీవల బల్లికురవ ఎస్సైగా పనిచేసిన సమయంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన ఓ వృద్ధుడిపై దారుణంగా కొట్టడం, రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడ్డారంటూ ఫిర్యాదులు చేయటంతో విచారణ అనంతరం ఎన్నికల కమిషన్ ఆగ్రహానికి గురయ్యాడు. అక్కడ నుంచి వీఆర్ కు బదిలీ చేశారు. ఎన్నికల బందోబస్తు డ్యూటీపై పర్చూరు ఆర్ఓ కార్యాలయం (తహశీల్దార్ కార్యాలయం) వద్ద ఉన్నారు.

ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : ఎమ్మెల్యే ఏలూరి అభ్యర్థితో వచ్చిన ప్రపోజర్పై ఎస్ఐ నాగ శివారెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురుసు ప్రవర్తన పై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎలక్షన్ కమిషన్‌కు జిల్లా ఎస్పీకి, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ని- ఎస్సై నాగశివారెడ్డికి షోకాజ్ నోటీసు జారీనిమెయిన్ గేట్ వద్ద విధినిర్వహణలో వున్న ఎస్సై నాగ శివారెడ్డి తెలుదేశం పార్టీ కార్యకర్తలను అసభ్యకర పదజాలంతో దూషించాడని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు స్వయంగా జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సైని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పిలిపించి వివరణ కోరి ఎస్సై కి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు.ఘటన పై ప్రత్యేక విచారణ అధికారిగా బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణని నియమించినట్లు తెలిపారు.

వేమూరి రామయ్యను పరామర్శించిన కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న పీసీ పల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్యను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు మంగళవారం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని యధావిధిగా రాజకీయాలలో చురుగ్గా పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పామూరు పీసీ పల్లి మండలాల్లోని పలు గ్రామాలను జనార్ధన్ రావు పర్యటించి బుధవారం జరుగు ఉగ్ర నరసింహ రెడ్డి నామినేషన్ కార్యక్రమాలపై చర్చించారు. నామినేషన్ ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల నాయకులు ను జనార్ధన్ రావు కోరారు. కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఇరిగినేని తిరుపత నాయుడు తనయుడు రవీంద్రబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసం కోసమే మార్చ్ ఫాస్ట్

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును భయపడకుండా వినియోగించుకోటానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం కేంద్రం సాయుధ బలగాలతో కురిచేడు మండలంలో సమస్యాత్మకమైన గ్రామాలలో మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు భరోసా కల్పించేందుకే మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్నట్లు రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజల్లో ఆత్మవిశ్వాసము నింపేందుకు అని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదేవిధంగా మీ దగ్గర ఉండే మొబైల్ లో వాట్సాప్ గ్రూపులలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టరాదని అలా రెచ్చగొట్టే వ్యాఖ్యల గ్రూపులలో పోస్ట్ చేస్తే అడ్మిన్ బాధ్యత వహించాల్సి వస్తుందని మోటార్ సైకిల్ ఆటోలు

ట్రాక్టర్లు తదితరా వాహనాలపై రాజకీయ నాయకుల బొమ్మలు గుర్తులు ఉన్నట్లయితే వెంటనే తీసివేయాలని సూచించారు ప్రజలు గమనించి సత్ ప్రవర్తనతో నడుసుకోవాలని కోరారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం: ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : పార్టీలకు అతీతంగా ఆంక్షలు లేని సంక్షేమ పథకాలు అందిస్తామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని ద్రోణాదుల గ్రామ ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు, మండల కేంద్రమైన మార్టూరులోని 25,26 బూతులు సంబంధించి గన్నవరం రోడ్డు,రాయల్ స్కూల్,మసీదు వెనక బజార్ ఎరుకల కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానికుల నుండి సమస్యలను తెలుసుకుంటూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటి సామాన్యులు బతికే పరిస్థితులు లేకుండా పోయిందన్నారు. ఇసుకధర ఇష్టానుసారంగా పెంచి అందుబాటులో లేకుండా చేసి, వైసీపీ నాయకులు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ఆంక్షల్లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తార న్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాయకత్వంలో దళితులపై అరాచక పాలన సాగుతోందన్నారు. ఈ అరాచక పాల నకు దళితులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో బలౌతున్నా

రన్నారు.ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నా రన్నారు. రూ.4426 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. తెలుగుదేశం హయాంలో ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జేసీబీలు, ఇన్నోవా కార్లు, ట్రాక్టర్లు, రాయితీ లోన్లు అందిం చామని తెలిపారు. కానీ ఇప్పుడు కార్పొరేషన్లలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జీతాలివ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఏం చేశాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని విమర్శిం చారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు,ఆడిన గులక రాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారని దుయ్యబ ట్టారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం కోసం అన్ని రంగాల ప్రగతి కోసం స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్ రజాక్, మహమ్మద్ ఫరూక్ జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనుల పండుగగా శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం : శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం భక్తుల కోలహాలం మధ్య కనుల పండుగగా మంగళవారం ఉదయం జరిగింది. స్వామి వారి కళ్యాణం సందర్భంగా ఆలయ ఈవో గొల మారు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పనాచా ర్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛాల మధ్య స్వామి వారి కళ్యాణం కనుల పండుగగా సాగింది. స్వామి వారి కల్యాణంలో తిలకించేందుకు తెల్లవారుజామున 3 గంటల నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. జై శ్రీ లక్ష్మి చెన్నకేశవ అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. స్వామి వారి కళ్యాణం జరుగుతున్నంతసేపు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తిలకిస్తూ పులకించిపోయారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ ముత్యాల తలంబ్రాలను ప్రముఖులు స్వామివారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ

చైర్మన్ పెనుగొండ కేశవరావు, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సతీమణి దుర్గ కుమారి, వారి కుమారుడు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య, ఎన్ఎస్ అగ్రికల్చర్ కళాశాల చైర్మన్ నాదెళ్ళ చంద్రమౌళి, రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, మున్సిపల్ చైర్మన్ సిహెచ్. బాలమురళీకృష్ణ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి , వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య దంపతులు పాల్గొన్నారు.

బాలవికాస్ కేంద్రాల ద్వారా సంస్కారం అలవడుతుంది

విశాలాంధ్ర-మార్కాపురం : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలవికాస్ కేంద్రాల ద్వారా చదువు, సంస్కారం అలవడుతుందని ప్రముఖ వినోద్ హాస్పిటల్ డాక్టర్ వింధ్యా వైష్ణవి అన్నారు. సోమవారం స్థానిక పాండురంగస్వామి గుడి పైన గల కళ్యాణ మండపం నందు సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ శివప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలవికాస్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అటల ద్వారా పిల్లల్లో మంచి ఏకాగ్రత,శరీర దృఢత్వం, పాటలు కళల ద్వారా వారిలోని సృజనాత్మకతను మరియు అక్కడ నేర్చుకున్న విషయాలను నాటకాల ద్వారా ప్రదర్శన అబ్బురపరిచిందని సమరసత సేవా ఫౌండేషన్ ని అభినందించారు. ఎస్ ఎస్ ఎఫ్ సభ్యురాలు,మానవతా సేవా సంస్థ కన్వీనర్ వనజాక్షి ఆ సంస్థ ద్వారా పిల్లలకి ఉపయోగపడే బహుమతులు, మరియు మాతాజీలకు చీరలు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు, సంస్కారం, అట,పాట, కళల బడి పేరుతో నిర్వహిస్తున్న బాలవికాస్ కేంద్రాల్లో పిల్లల్లో దేశభక్తి ,సామాజిక ధార్మిక చేతన్యం పెరుగుతుందని అన్నారు. జిల్లా మహిళా సహ కన్వీనర్ బండారు మాధవి మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ మత్స్యకార పల్లెల్లో మార్కాపురం కేంద్రంగా 21 దేవాలయాలు నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ సభ్యులు ఎన్ సుజాత, ఓ భాగ్యలక్ష్మి ,చంద్రకళ,స్రవంతి ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ అవిసినేని రమణయ్య,మండల మహిళా సహ కన్వీనర్ మల్లీశ్వరి,మరియు పిల్లల తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ సభ్యులు, ధర్మప్రచారక్‌లు పాల్గొన్నారు.

సినిమా చిత్రీకరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జాతీయ రహదారి పక్కన ఉన్న అమ్మ మెకానిక్ వద్ద నూతన సినిమా చిత్రీకరణ జరిగింది. నూతన నటీనటులతో నిర్మిస్తున్న మన్మయి చిత్ర సినిమా షూటింగ్ మంగళవారం ఉప్పుగుండూరు గ్రామంలో జరిగింది. జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న పరవీడు కాలనీ, 216 జాతీయ రహదారి పక్కన ఉన్న అమ్మ మెకానిక్ వర్క్ షాప్ వద్ద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు.

జన జాతరను తలపించిన వేగేశన నామినేషన్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ నామినేషన్‌కు నియోజకవర్గంలో ఊరు వాడ ఒక్కటై జనం అడుగులు కలిపి నడిచారు. పిట్టలవానిపాలెం నుంచి కర్లపాలెం బాపట్ల వరకు తొడుగా వచ్చిన నామినేషన్ వేయించారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు నామినేషన్ పర్వం మంగళవారం కనులు పండువగా సాగింది. తొలుత పిట్టలవానిపాలెం మండలం అల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేగేశన నరేంద్ర వర్మ రాజు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా ఆలయ పూజారులు పూజలు జరిపి నరేంద్రవర్మకి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అశేష జనవాహిని నడుమ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఖాజీపాలెం, పిట్టలవాని పాలెం, చందోలు, రెడ్డిపాలెం, బిడారు దిబ్బ, బుద్దాం, కర్లపాలెం, నందిరాజుతోట, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, దరివాద కొత్తపాలెం,శ్రీనివాస్ సినిమాహాల్ గడియార స్థంబం, నుండి ఎమ్మార్వో ఆఫీస్‌కు చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. వేగేశన అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ వెంట సాగారు. దారిపోడవున పూలు చల్లుతూ సాగగా మహిళలు హారతులు ఇచ్చారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంలో బీసాబత్తిన గోపి భారీ గజమాల, నందిరాజుతోట వద్ద మార్పు ఆనంద్ భారీ గజమాల, అంబేద్కర్ సర్కిల్‌లో అదే వంశీ, ఐనం పూడి షాలెంరాజు, రాజేంద్రలు భారీ గజమాల వేగేశనకు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. తొలుత అంబేద్కర్ విగ్ర హానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌తో కలిసి వేగేశన పూల మాలలు వేసి నివాళురల్పించారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుండి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, మాజీ టీడీపీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నరేంద్ర వర్మ రాజుతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. జనసేన బాపట్ల నియోజక వర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ ప్రచార రథంపై నుండి జనసైనికులను ఉత్సాహ పరుస్తూ నరేంద్ర వర్మరాజు నామినేషన్ ప్రక్రియకు మరింత ఊపు తెచ్చారు. - నామినేషన్ అనంతరం టీడీపి మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత బీజేపీ నాయకులైన అన్నం సతీష్ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ సుమారు 30 కిలోమీటర్ల మేర దారి పొడు గునా వేలాది మంది ప్రజలు, అభిమానులు పొద్దున్న ఏడు గంటల నుండి మధ్యాహ్నం 02:30 వరకూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా వచ్చారన్నారు. 2014, 2019లో వచ్చినంత జనాన్ని మళ్లీ ఇవాళ చూశానన్నారు. అప్పటి చేదు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చెయ్యాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల్లో గెలవాలనే కసి స్పష్టంగా కనబడు తోందన్నారు. ఇప్పటి నుండి ప్రత్యర్థి పార్టీలు ప్రలోభాలకు, అవసరమైతే ఇబ్బందులకు గురిచేస్తారని, దానికి తట్టుకుని నిలబడాలని కూటమి పార్టీల కార్యకర్తల్లో ధైర్యాన్ని నూరిపోశారు. పోలింగ్ రోజున ఆఖరి ఓటు పోల్ అయ్యే వరకూ ఇవాళ నామినేషన్‌లో ఏదైతే ఉత్సాహాన్ని చూపించారో అదే ఉత్సాహాన్ని చివరి వరకూ కొనసాగించాలన్నారు.

బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఇంతటి మండుటెండలో సైతం ఉదయం ఏడుగంటల నుండి మధ్యాహ్నం 02:30 గంట లకు నామినేషన్ ప్రక్రియ వరకూ తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్క అభిమానికి, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు మంచి చెయ్యాలని చూస్తే ప్రజల నుండి ఇంతటి ప్రోత్సాహంతో పాటు సహాయ సహకారాలు ఉంటాయా అని అనిపించిం దన్నారు. నాలుగు దఫాలుగా బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గ స్థానంలో ఓడిపోతున్నామని ఈసారి ఎలాగైనా గెలవా లన్న కసి ప్రజలు, అభిమానుల్లో బలంగా నాటుకుంద న్నారు. అవినీతి నాయకుల్ని గౌరవంగా సాగనంపడమే అంతిమ లక్ష్యంగా టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీలు పని చేస్తు న్నాయని పవన్ కళ్యాణ్ త్యాగం, బీజేపీ,జనసేనలతో కలిసి టీడీపి రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. రైతులకు, సాగునీరు ప్రజలకు తాగు నీరు, పంటకాలువల నిర్మాణం, మురికి కాలువల ప్రక్షాళన మొదలగు కనీస అవసరాలను తీర్చేదిశగా పనిచేస్తానని బాపట్ల ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడి శీలం నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జేడి శీలం మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషాకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పించాలన్నారు. గతంలో కాంగ్రెస్ హయంలో జరిగిన అభివృద్ధి కంటే మరింతగా జిల్లా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి మరొక సారి అవకాశం ఇవ్వాలని జేడీ శీలం కోరారు. కాంగ్రెస్ పార్టీ పునర్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలంనికి ఎమ్మెల్యే అభ్యర్థిగా గంటా అంజిబాబును అత్యధిక ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.

నేడు షర్మిల రేపల్లెలో పర్యటన

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల న్యాయయాత్రలో భాగంగా బుధవారం రేపల్లె బస్టాండ్ సెంటర్లో ఉదయం 10గంటలకు జరిగే బహిరంగసభకు హాజరవుతారని రేపల్లె కాంగ్రెస్ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావు నామినేషన్ కార్యక్రమంలో షర్మిల పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజానీకం అందరు ఇండియా కూటమిలో భాగంగా ఉన్న వామ పక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.జోక్, కే నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్య ర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తరు ణంలో బుధవారం జరిగే తన నామినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మంగళవారం కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం ఉదయం 9:30 గంటలకు అమరావతి మైదానం నుంచి నామినేషన్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ నాయ కులు కార్యకర్తలు ప్రజలు ,అభిమానులు, తెలుగుదేశం పార్టీలోని అన్ని అనుబంధ కమిటీలోని రాష్ట్ర, జిల్లా ,మండల గ్రామ స్థాయి నాయకులు మహిళలందరూ తరలివచ్చి తనను ఆశీర్వదించి విజయానికి సహకరించాలని కోరారు.

శ్రీ హరి హర క్షేత్రం వార్షికోత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : పట్టణంలోని శ్రీహరి హర క్షేత్రం 18వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి సేవా సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.శ్రీ పరి వ్రాజకా చార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.

బాపట్ల భవిష్యత్తు కోసం కోన, జగన్ గెలవాలి

ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్

విశాలాంధ్ర - కర్లపాలెం : నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ స్పష్టం చేశారు. మండలంలోని బుద్దాం గ్రామంలో మంగళవారం ఆయన బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి,ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ తరపున ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా మరల కోన రఘుపతి తప్పకుండా విజయం సాధించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని వారి అభివృద్ధి మరింతగా కొనసాగాలి అంటే కచ్చితంగా ఆయన ముఖ్యమంత్రిగా మరల అధికారాన్ని చేపట్టాలన్నారు. బాపట్ల ప్రాంతంలో ఉన్న సముద్ర తీర గ్రామాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందాలంటే కోన రఘుపతి కచ్చితంగా గెలవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతన్నలకు అండదండగా ఉన్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతి ఎంపీ అభ్యర్థిగా నందిగాం సురేష్‌ను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఇరువురిని గెలిపించాలన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ ఏడుకొండలు,మాజీ సర్పంచ్ జీఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత గుండ్రెడ్డి శివ,ఎంపీపీ వనజ,ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ,ఎంపీటీసీలు కమల, ఆసిఫ్, జయ భరత్ రెడ్డి,సర్పంచులు వెంకటేశ్వర్లు, భాను, అంకమ్మ, నాయకులు శివారెడ్డి, సాగర్,బెనర్జీ,కత్తి కిరణ్, ఇమ్రాన్, అర్జున్ రెడ్డి, ధర్మేంద్ర, కంకిపాటి నాగరాజు, అమీర్, బాబూరావు, పందరబోయిన వెంకయ్య, పేరాల సురేష్, శ్యాంబాబు, యాకోబు, గొర్ల సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, అక్కల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న మహిళామణులు

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలో ప్రధాన పార్టీలలో మహిళామణులు ఎన్నికల ప్రచారంలో దుసుకెళ్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు తోడుగా నేనుసైతం అంటూ ఆయన సతీమణి కరణం గీత, కరణం వెంకటేష్ సోదరి గోరంట్ల సుధారాణిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గతంలో వైసీపీ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి,వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలని కోరుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం చారిత్రక అవసరమని చీరాలలో కరణం వెంకటేష్‌తోనే అభివృద్ధి సాధ్యమని తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో నేనుసైతం అంటూ సీనియర్ నాయ టకురాలు సజ్జ హేమలత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.చీరాల అసెంబ్లీ అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్యను గెలిపించాలని బీసీల పార్టీ టీడీపీ అంటూ తనదైన శైలిలో సజ్జ హేమలత,మాలకొండయ్య తనయురాలు శివ నారాయణ దేవి ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

భర్త,సోదరుడి గెలుపు కోసం కరణం గీత,గోరంట్ల సుధారాణి ప్రచారం నిర్వహిస్తుంటే తెలుగు దేశం పార్టీ,గెలుపుకోసం సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత,తన తండ్రి మాలకొండయ్య గెలుపు కోసం శివ నారాయణ దేవి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారో వేచి చూద్దాం.

ఎస్ఎస్‌టీ బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-బాపట్ల : ఎస్ఎస్‌టీ బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. జిల్లాలో చెక్ పోస్ట్‌ల వద్ద ఎస్ఎస్‌టీ బృందాలు నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్పీ జూమ్ యాప్ ద్వారా మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి వీక్షణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్‌టీ బృందాలు నిర్వహిస్తున్న విధులు, వాహన తనిఖీలు చేసే విధానం, ప్రజలతో నడుచుకోవలసిన తీరు, ఇతర విధి విధానాల గురించి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలంటే ఎస్ఎస్‌టీ బృందాలు నిర్వహిస్తున్న విధులు చాలా కీలకమైనవని, వారి విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నామని, జిల్లాలోని ప్రతి చెక్ పోస్ట్‌లో సీసీ కెమెరాలు అమర్చామని, బృందాలు నిర్వహించే వాహన తనిఖీలను జిల్లా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షిస్తారి అన్నారు. ప్రతి చెక్ పోస్ట్‌లో మూడు షిఫ్ట్‌లలో 24 గంటల పాటు ఈ బృందాలు విధులు నిర్వహించే విధంగా పోలీస్ సిబ్బందిని, రెవెన్యూ అధికారులను నియమించారన్నారు. చెక్ పోస్ట్‌లలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. రూ. 50,000 కన్నా ఎక్కువ మొత్తంలో నగదు రవాణా చేస్తున్న, పదివేల రూపాయలు కన్నా ఎక్కువ విలువ గల ప్రచార సామాగ్రి తరలిస్తున్న వాటిని సీజ్ చేయాలన్నారు. సీజ్ చేసిన నగదును జిల్లా గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలన్నారు. ఎస్ఎస్‌టీ బృందాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వారు విధులను మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అక్రమ మద్యం,నగదు,ఇతర ప్రలోభాలకు గురి చేసే బహుమతులను కట్టడి చేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్,ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్లు కె.శ్రీనివాస రెడ్డి, సిహెచ్.సింగయ్య, జిల్లాలోని నియోజకవర్గ నోడల్ పోలీస్ అధికారులు, ఎస్.ఎస్.టి బృందాల సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్

విశాలాంధ్ర - చీరాల : ఇండియా కూటమి అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం నామినేషన్ వేశారు. ఉదయం పందిళ్లపల్లి నుంచి రోడ్డు మార్గాన దాదాపు 13 కిలోమీటర్లు, ఇండియా కూటమిలోని సీపీఐ,సీపీఎం అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. చీరాల వరకు నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొని ఆమంచికి బీఫాం అందజేసి కాంగ్రెస్ కండువా కప్పారు. అనంతరం ఆర్ఓ ఆఫీస్‌లో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. చీరాలలో జరిగిన ఈ ర్యాలీలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరాకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐ ఏరియా కార్యదర్శి చిరమల ప్రకాష్ ఆధ్వర్యంలో మండల కార్య దర్శులు కార్యకర్తలు షుమారు యభైమందికిపైగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ గడి యారస్తంభం దగ్గర జరగాల్సిన షర్మిల బహిరంగ సభ అనివార్య కారణాలతో రద్దు అయ్యిందని ఇండియా కూటమి శ్రేణులు నిరాశకు గురికావదన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి తనను అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాశక్తి పథకాలతో మహిళలు మరింత శక్తివంతం: గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన మహాశక్తి పథకాలతో మహిళలు మరింత శక్తివంతమవుతారని ఎన్డీఏ కూటమి అద్దంకి నియోజకవర్గ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన అద్దంకి పట్టణంలోని 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో అత్యధిక ప్రాధాన్యతనిచ్చేది టీడీపీయేనని, స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కలిగించాలన్నదే పార్టీ ఆశయమన్నారు. విద్య,ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వరకు తెలుగుదేశం పాలనలో తీసుకున్న నిర్ణయాలు మహిళల శక్తిని చాటాయన్నారు. మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి,జనసేన,బిజెపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగ్ర నామినేషన్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీసపల్లి : బుధవారం జరిగే కనిగిరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నికల నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం అమరావతి గ్రౌండ్స్ నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో ఉగ్ర నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ, నాయకులు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.